## 258వ అధ్యాయం

## ٢٥٨ ـ بَابُ النَّهْيِ عَنْ نَقْلِ الْحَدِيثِ وَكَلَامِ النَّاسِ إِلَى وُلَاةِ الأُمُورِ إِذَا لَمْ تَدْعُ حَاجَةٌ كَخَوْفِ مَفْسَدَةٍ وَنَحْوِهَا

## ప్రజల సంభాషణలు, వారి మాటలు అనవసరంగా అధికారులకు చేరవేయరాదు. ఒకవేళ కల్లోలం వ్యాపించే లేక నష్టం జరిగే సూచనలుంటే అప్పుడు ధర్మసమ్మతమే

قَالَ الله تعَالى: ﴿وَلَا تَعَاوَنُوا عَلَى الْإِثْمِ وَالْعُدْوَانِ﴾ [المائدة: ٢]. وفي الباب الأحاديثُ السابقةُ في البابِ قبلَهُ.

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "పాపకార్యాలలో, అత్యాచారాలలో ఎవరితోనూ సహకరించకండి." (మాఇద: 2)

ఇంతకు ముందు అధ్యాయంలో వచ్చిన హదీసులు ఈ అధ్యాయానికి కూడా వర్తిస్తాయి. (అదనంగా మరో హదీసును పరిశీలించండి)

١٥٤٠ ـ وعن ابنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لا يُبَلِّغني أَحَدٌ من أَصْحَابي عَنْ أَحَدٍ شَيْئاً، فَإِنِّي أُحِبُّ أَنْ أَخْرُجَ إِلَيْكُم وأَنَا سَلِيمُ الصَّدْرِ» رواهُ أبو داودَ والترمذيّ.

1540. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: నా సహచరుల్లో ఎవరూ కూడా ఎవరి గురించీ నాతో ఏ మాటా చెప్పరాదు. ఎందుకంటే నేను మీ దగ్గరికి వచ్చినప్పుడు (మీలో ప్రతి ఒక్కరి విషయంలో) నా హృదయం స్వచ్ఛంగా ఉండాలని నేను కోరుకుంటాను. (అబూదావూద్-తిర్మిజీ)

(సుననె అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం - సుననె తిర్మిజీలోని మనాఖిబ్ అధ్యాయాలు)

## ముఖ్యాంశాలు

'మాట' అంటే దైవప్రవక్త (సల్లం)కు నచ్చని మాట లేక సంబంధిత దాసుని వ్యక్తిత్వానికి నష్టం కలిగించే మాట అని భావం. ఇందులో తోటివారి వ్యక్తిగత విషయాలను మరుగున ఉంచాలని తాకీదు చేయబడింది. ప్రజల మాటలు అనవసరంగా అధికారులకు చేరవేయటాన్ని వారించటం జరిగింది. ఇమామ్ నవవీ (రహ్మలై) పెట్టిన శీర్షిక ద్వారా కూడా ఈ విషయాలు బోధపడుతున్నాయి.